18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 23 జనవరి 2025 | పేజీలు 10




సాధారణ సర్వసభ్య సమావేశంలో నిబంధనలకు తూట్లు

వివరాలు 2లో

అమరవీరునికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

వివరాలు 5లో




# రహదారి భద్రతా నియమాలు పాటించండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

రహదారి భద్రతా నియమాలను అందరు పాటించాలని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు లో భాగంగా చిత్తూరు దర్గా సర్కిల్ నుండి గాంధీ విగ్రహం వరకు వాకథాన్ కార్యక్రమాన్ని చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్‌తో కలసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చూడా ఛైర్మన్ కఠారి హేమలత, అడిషనల్ ఎస్పి రాజశేఖర్ రాజు, డిటిసి నిరంజన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గత మూడు సంవత్సరాల కాలంలో దాదాపు 350 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయారని, గత సంవత్సర కాలంలోనే దాదాపు 120మంది ప్రాణాలు కోల్పోయారని, 50 శాతం ద్విచక్ర వాహనదారులు మరణించారని, ఇందులో 90శాతం వరకు యువత మరణించారన్నారు. జాతీయ రహదారి భద్రతపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలకు ఉపక్రమించిందన్నారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 16వ తేది వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతపై

మిగతా 2లో







- సామాన్య భక్తులకు అందుబాటులోకి ఆన్‌లైన్ ద్వారా దర్శనం టోకెన్లు జారీ
- బాల్య వివాహాలు జరగకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సమన్వయం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్
- బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా, పట్టిష్ట ఏర్పాట్లు బందోబస్తుతో నిర్వహిస్తున్నా
- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సమన్వయంతో
# పటిష్టంగా ఏర్పాట్లు చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**



దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ మంచి అనుభూతితో దర్శనం కల్పించేలా, పటిష్ఠ బందోబస్తుతో ఏర్పాట్లును నిర్వహించాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలోని పరిపాలన భవనంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 2025 నిర్వహణపై కలెక్టర్ ఆలయదేవస్థానం ఈఓ బాపిరెడ్డి, అడిషనల్ ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, ఆర్డీఓ శ్రీకాళహస్తి భానుప్రకాష్ రెడ్డి, పాలకమండలి సభ్యులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 నుంచి మార్చి

మిగతా 8లో






## ఆంధ్రప్రదేశ్ యువ కెరటం మంత్రి లోకేష్

**మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన నీటి సంఘం అధ్యక్షులు పాదర్తి కిరణ్ నాయుడు**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మన ఆంధ్రప్రదేశ్ యువ కెరటం ఐటీ అభివృద్ధి మకుటం, గ్రామ అభివృద్ధికి దిక్సూచి యంగ్ డైనమిక్ లీడర్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాచవరం నీటి సంఘం అధ్యక్షులు పాదర్తి కిరణ్ నాయుడు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో విజన్ కలిగి ఉన్న నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు అని పాదర్తి కిరణ్ నాయుడు అన్నారు. పాదయాత్ర చేసి యువత ఎదురుకుంటున్న



సమ స్యలు, ఉద్యోగ, ఉపాధి సమస్యలు తెలుసుకుంటూ.. రైతులు, మహిళలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పాదయాత్రలో తెలుసుకున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని పరిపాలించి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచి అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారా లోకేష్‌కు ఉదయ్ భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని ఐటీ రంగంలో, విద్యారంగంలో అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఉన్న ఏకైక నాయకుడు సీఎం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిద్దలూరు ఉదయభాస్కర్ రెడ్డి అన్నారు. ముందుగా నారా లోకేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని ఆ శిరిడి సాయిబాబా, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు, అల్లా జీసస్ ఆశీస్సులు, ఉండాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మన ఆంధ్రప్రదేశ్ యువ కెరటం ఐటీ అభివృద్ధి మకుటం, గ్రామ అభివృద్ధికి దిక్సూచి యంగ్ డైనమిక్ లీడర్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. భవిష్యత్తులో విజన్ కలిగి ఉన్న నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు అని పాదర్తి కిరణ్ నాయుడు అన్నారు. పాదయాత్ర చేసి యువత ఎదురుకుంటున్న సమస్యలు, ఉద్యోగ, ఉపాధి సమస్యలు తెలుసుకుంటూ.. రైతులు, మహిళలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పాదయాత్రలో తెలుసుకున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని పరిపాలించి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచి అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయనకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిద్దలూరు ఉదయభాస్కర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు మంత్రి లోకేష్

**తేదేపా నేతలు వినోద్ నాయుడు, పరంధామరాజు**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే తనయుడు మన యువ కెరటం ఐటి అభివృద్ధి ప్రదాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగాన్ని రాష్ట్రంలోని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తున్నారని, రాష్ట్రాన్ని ఐటీ రంగంలో, విద్యారంగంలో అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఉన్న ఏకైక నాయకుడు సీఎం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తండ్రికి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్ బాబు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఉపసర్పంచ్ వినోద్ నాయుడు, పరంధామ రాజు అన్నారు. ముందుగా నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ శిరిడి సాయిబాబా, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు, అల్లా జీసస్ ఆశీస్సులు, ఉండాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడివించాలని వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# రహదారి భద్రతా నియమాలను పాటించండి

**(మొదటిపేజీ తరువాయి)**

అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా రోడ్ సేఫ్టీ మీటింగ్ లు నిర్వహించామని, వాకథాన్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని కళాశాలలకు అధికారులు వెళ్ళి యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వలన ఖచ్చితంగా ఏదో ఒక రోజు ప్రమాదాల బారిన పడతారన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించిన వారి కుటుంబాలు ఇబ్బందులలో పడ్డాయని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన కొద్దిపాటి గాయాలతో ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, రోడ్డు భద్రతలో భాగంగా చిత్తూరు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించడంలో పోలీస్ వారికి ప్రజలు సహకరించాలని కోరారు.



# సాధారణ సర్వసభ్య సమావేశంలో నిబంధనలకు తూట్లు

**తూతూ..మంత్రంగా నిర్వాహణ సర్వత్రా విమర్శలు**

**వేదికపై అనర్హులు..మండిపడుతున్న తెలుగుతమ్ముళ్ళు**

**ఎమ్మెల్యే సాక్షిగా సభ నిర్వాహణ అభాసుపాలు..!**

**ఎంపిడివో నిర్లక్ష్య వైఖరి..పెత్తందార్లకు రెడ్ కార్పేట్..?**

**జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం..?**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** గాడి తప్పుతున్న బిఎన్ కండ్రిగ మండల అధికార యంత్రాంగం మండల స్థాయిలోని సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ నూతన అభివృద్ధి కార్యకలాపాలకు ప్రణాళికలను సిద్ధం చేసేలా సమయస్ఫూర్తితో నిర్వహించాల్సిన సాధారణ సర్వసభ్య సమావేశం స్థానిక ఎమ్మెల్యే సాక్షిగా అభాసు పాలైన నేపథ్యం తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. బుధవారం ఇక్కడ ఎంపీడీఓ త్రివిక్రమరావు సాధారణ సర్వ సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే ఆదిమూలం హాజరయ్యారు. సభ నిర్వహణ తూతూ మంత్రంగా సాగించి, పెత్తందార్లకు రెడ్ కార్పేట్ వేశారంటూ సర్వత్రావిమర్శలు గుప్పుమన్నాయి. సభ నిర్వాహణ నియ మాలను విస్మరించి అనర్హులను వేదికపై కూర్చోపెట్టడం చర్చనీయాం శమైంది. గత వైసిపి ప్రభుత్వం కన్వీనర్‌గా హవా నడిపిన విద్యానాథ్ రెడ్డి, ఓ సర్పంచ్ తనయుడుగా చలామణి అవుతున్న కార్తీక్ లను సభా వేదికపై ఎలా కూర్చోపెట్టి సఫర్యలు చేస్తారంటూ స్థానిక తెలుగు తమ్ముళ్ళు మండిపడుతున్నారు. ఎంపీడీఓ నిర్లక్ష్య వైఖరి, లోపాయకార శైలి పెత్తందార్లకు ఎర్రతివాచీలు పరుస్తూ అధికార పాలన వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నా రనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా అధి కారులు సక్రమంగా మండలస్థాయి అధి కారుల పనితీరును పర్యవేక్షించక పోవడ మే ప్రధానసమస్యగా మారుతోందని తెలు స్తోంది. ఇకనైనా జిల్లా అధికార యంత్రాం గం ప్రత్యేకచర్యలు చేపట్టి ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా చూడాల్సిన వ్యవస్థాపరమైన అధికార భాద్యత ఉంది.





# డయాలసిస్ రోగుల కోసం నెఫ్రోప్లస్ 'ఆశాయెయిన్' కార్యక్రమం

**కమ్యూనిటీ బిల్డింగ్ ఈవెంట్‌లో 300 మంది రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని, పరస్పర అనుబంధం, చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు**

nephroplus

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

నెఫ్రోప్లస్, డయాలసిస్ రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్న భారతదేశంలోని ప్రముఖ డయాలసిస్ సేవల నెట్‌వర్క్, తిరుపతిలో డయాలసిస్ రోగుల కోసం ప్రత్యేకంగా 'ఆశాయెయిన్' కార్యక్రమాన్ని నిర్వహిం చింది. ఈ స్ఫూర్తిదాయకమైన చొరవ డయాలసిస్ రోగులలో పరస్పరం సంభాషించుకోవడానికి, వారి భావాలను పంచుకోవడానికి మరియు వారి డయాలసిస్ ప్రయాణంలో వారి సంకల్పాన్ని పెంపొం దించడానికి వారికి ఒక అవకాశం కల్పించడం ద్వారా వారి మనోధైర్యాన్ని పెంపొందించడానికి, ప్రోత్సహించడానికి రూపొందించ బడింది. నెఫ్రోప్లస్ సిబ్బందితో పాటు 250కిపైగా అతిథులు పాల్గొనడం, 500 కంటే ఎక్కువ మంది ప్రేక్షకులతో, తిరుపతిలో 'ఆషాయెయిన్' గొప్ప విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమం డిపిఆర్ కళ్యాణ మండపం వద్ద జరిగింది, ప్రారంభోత్సవ కార్యక్ర మంలో సాంప్రదాయ భరతనాట్యం ప్రదర్శన జరిగింది. హాజరైన వారికి అవగాహన కల్పించడానికి, ప్రేరేపించడానికి మరియు వినోదం కోసం తంబోల, డిజిటల్ గేమ్లతో సహా ఆకర్షణీయమైన కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి వెబ్‌నార్ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యంత అనుభవ జ్ఞులైన నెఫ్రాలజిస్టులు, కార్డియాలజిస్టులు, సీనియర్ సిబ్బంది పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా డాక్టర్ శివపర్వతి (సీనియర్ నెఫ్రాలజిస్ట్), డాక్టర్ హేమచంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డయాలసిస్ రోగుల ధైర్యం, పట్టుదలను గౌరవించే అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఇదే విషయంపై వ్యాఖ్యానిస్తూ,కమల్ డి.షా, సహ వ్యవస్థాపకుడు నెఫ్రోప్లస్ అన్నారు. "ఆశాయెయిన్" డయాలసిస్ రోగుల బలం, సంకల్పాన్ని జరుపుకుంటుంది. నెఫ్రోప్లస్ వద్ద, మేము ఆనందం, విద్యకు అవకాశాలను అందించడానికి అంకితభావంతో ఉన్నాము. రోగులు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి హాజరు కావడం అనేది దాని ప్రభావం మరియు ప్రేరణకు నిదర్శనం. రోగుల ఇందులో పాల్గొనడం మాకు చాలా సంతోషాన్నిచ్చింది, ఎందుకంటే వారే దీన్ని విజయవంతం చేశారు. డయాలసిస్ రోగుల అసాధారణమైన స్ఫూర్తి, సానుకూల దృక్పథంతో జీవిత సవాళ్లను ఎదుర్కొనే వారి అద్భుతమైన శక్తి, ధైర్యాన్ని జరుపుకుంటూ, ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకమైన, చిరస్మరణీయమైన రోజుగా నిలిచింది.

## మహిళ ఆర్థిక స్వావలంబనకు కృషి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మహిళా ఆర్థిక స్వావలంభనకు అదాని ఫౌండేషన్ (కృష్ణపట్నం పోర్టు) కృషి చేస్తుందని కెవికె అధిపతి డాక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం అదానీ ఫౌండేషన్ సామాజికబాధ్యతలో భాగంగా రెండు రోజులు పాటు వెంకటగిరి కృషి విజ్ఞాన్ కేంద్రం సహకారంతో చిలకూరు మండలం తమ్మిన పట్నం గుమ్మళ్లదిబ్బ గ్రామాలకు చెందిన 27 మంది మహిళలకు వేరుశనగ చిక్కీలు తయారీ తోపాటు మార్కెటింగ్ విధానంలో మెలకువపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. చిక్కీలతయారీతో పాటు మార్కెటింగ్ మెళుకువలను ప్రాక్టికల్స్ గా వారికి వివరించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంభన సాధిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా అభివద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె బృందం అదాని ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ సేవాసమితి ఆద్వర్యంలో గమళ్లపాళెం ఓం సాయి రామ్ వృద్ధుల వసతిగృహంలో అన్నదానం నిర్వహించారు. బుధవారం సంస్థ అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామ సుందరరావు దాతృత్వం తో కార్యక్రమం నిర్వహించారు. శ్యామ్‌యాదవ్ మాట్లాడుతూ వృద్ధులు తగుజాగ్రత్తలు తీసుకొని జీవితాన్ని ఆనందంగా గడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్, కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.



## మద్యంతో పట్టుబడ్డ వ్యక్తి

**బస్ షెల్టర్‌లో మద్యం అమ్మకం.. వ్యక్తి అరెస్టు... సూర్య కథనానికి స్పందన**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బస్టాండ్‌లో బస్ షెల్టర్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన మద్యం అమ్ము తుండగా రాబడిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో దాడిచేసి ఒక వ్యక్తిని అదుపు లోకి తీసుకోగా అతనివద్ద 24క్వాటర్ బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. పెద్దపంజాణి మండలం నగిరేపల్లికి చెందిన రామిరెడ్డి కుమారుడు కరుణాకర్‌గా తెలియజేశారు. ఇతన్ని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై నాగేశ్వర్ రావు తెలిపారు. గత రెండు రోజుల క్రితం సూర్యదినపత్రికలో బస్ షెల్టరా? లేక బెల్టుషాపా? అనే శీర్షిక కథనానికి స్పందనతో బుధవారం ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.



## విద్యుత్ సమస్యలు పరిష్కారానికే లోక్ అదాలత్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు సబ్‌డివిజన్ పరిధిలోని పలు మండలాలకు సంబంధించిన పలమనేరు సబ్ డివిజన్ ఆఫీసు నందు ప్రత్యేక విద్యుత్ లోక్‌అదాలత్‌ను సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ శ్రీనివాస్, ఆంజనేయమూర్తి, ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, రిటైర్డ్ జడ్జ్ హాజరయ్యారు. ఇందులో పది అర్జీలు వినియోగదారుల నుండి రావడం జరిగిందన్నారు. వాటికి సంబంధించిన రసీదులు ఇచ్చి పంపినారు. ఇందులో ఏఈకి సమస్యలు పరిష్కరించవలసిందిగా తెలిపారు. త్వరలోనే మిగిలిన సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు డివిజన్ నుండి శ్రీనివాసమూర్తి, ఏడిఈ చిన్నబ్బా,ఏఈలు రామకృష్ణ, అర్జున్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



## డీఎల్‌డీఓ వాణి సమీక్ష

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు మండల కార్యాలయంలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు ఆధ్వర్యంలో బుధవారం డివిఎల్‌డీఓ వాణి సిబ్బందితో సమీక్షించారు. మండలంలోని వాకాడు 1, 2, కల్లూరు, కొండాపురం, నెల్లిపూడి గ్రామ సచివాలయంలోని విఆర్వోలకు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఏఎన్ఎంలకు పలు సర్వే నిర్వహణలో వెనుకంజలో వాకాడు మండలం ఉండడంతో సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని కుటుంబాలకు హౌస్ ఓల్డ్ సర్వే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు వీఆర్వోలకు సచివాలయం సిబ్బందికి ఈ సమీక్ష ద్వారా తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఉమామహేశ్వర రావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ సేవలపై డీఎల్డీఓ సమీక్ష

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** డిఎల్డిఓ వాణి బుధవారం చిట్టమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయమున్ని సందర్శించారు. ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయ సేవలు పురోగతిపై వివరాలడిగి తెలుసుకున్న ఆమె కార్యదర్శులు, సిబ్బంది లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సచివాలయం సేవలకు సంబందించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా ఐకాన్ మార్కండేయ నాయుడు వర్ధంతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** విలువలు, నైతికకు నిలువెత్తు నిదర్శనం, ఆదర్శ ప్రాయుడు, స్ఫూర్తి ప్రదాత, చిట్టమూరు రాజకీయాలకు ఐకాన్ స్వర్గీయ గణపర్తి మార్కండేయ నాయుడని పలువురు కొనియాడారు. బుధవారం మార్కండేయనాయుడు 36వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ మండలకేంద్రం ఏర్పాటులో క్రియాశీలకంగా పనిచేసిన మార్కండేయ నాయుడు కోట్ల రూపాయలు విలువైన తమ భూములను కార్యాలయాలకు కట్ట బెట్టారన్నారు. విలువలు, విశ్వసనీత, నైతిక రాజకీయాలలో ప్రతిభ కనబరిచి, యువత, విద్యార్థులకు ఆదర్శవంతమైన జీవితాన్ని ఇచ్చిన మహనీయుడన్నారు. రాజకీయాలలో రాణించి, పేదలకు అండగా అనుకున్న గమ్యాన్ని సాధించడంలో ముందుండి నడిపించి నమ్ముకున్న వారిని విజయ తీరాలకు చేర్చిన స్ఫూర్తి ప్రదాతని కొనియాడారు. తమ కుటుంబానికి రాజకీయ ఓనమాలు నేర్పిన మార్గదర్శకులన్నారు. నిబద్ధత, ప్రేమకు ప్రతిరూపం, సమర్ధ వ్యక్తిత్వం, కఠోర శ్రమ, జీవిత ప్రభావశీలుడిగా ఎదిగిన ఆయన ద లెజెండ్ అన్నారు. అంతటి ఘణకీర్తి కలిగిన మార్కండేయ నాయుడు పేరు సువర్ణాక్షరాలతో మండల చరిత్రలో నిలిచేలా



పెద్దలు గంగా ప్రసాద్, ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారంతో మండల కార్యాలయాల సముదాయానికి నామకరణం చేసేందుకు కార్యాచరణ రూపొందించి, అమలయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు గణపర్తి కిషోర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీదూరు కోటయ్య, నాయకులు గోపాల్ నాయుడు, బాబు నాయుడు, మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, గుండు బోయిన కస్తూరయ్య, పటాన్ బషీర్ ఖాన్, స్థానిక ప్రధానోపాధ్యాయురాలు మీనా కుమారి, పలువురు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్రకుమార్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతిపక్ష పార్టీ అయిన వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూనే ఉన్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్రకుమార్ మండి పడ్డారు. బుధవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ సొంత పత్రిక ద్వారా కూడా తప్పుడు కథనాలు ప్రచురించి కూటమి నాయకులను తప్పుఉదోవ పట్టిచండం మంచి పద్దతి కాదన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన, విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా తీసుకువచ్చిన ఆర్థిక ప్రాజెక్టుపై కూడా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మంచి చేసే ప్రభుత్వంపై మంచి పనులపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం వైసీపీ నాయకులకు సిగ్గు చేటన్నారు. నేడు కూటిమి ప్రభుత్వం వచ్చిన తరువాత నరేంద్రమోదీ ప్రధాన మంత్రిగా ఆయన సహకారంతో అమరావతిలో 21 వేల కోట్ల రూపాయలతో



పనులు ప్రారంభించారన్నారు. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు పనులను కూడా ప్రారంభించారన్నారు. విశాఖ రైల్వే జోన్‌కు కూడా శ్రీకారం చుట్టారన్నారు. జాతీయ రహదారుల పనులను కూడా వేగవంతం చేస్తూ వెళ్తున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు 2019లో మాత్రం ఒక్కసారి దావోస్‌కువెళ్లి ఒట్టి చేతులతో తిరిగి వచ్చారన్నారు. అలాంటి వ్యక్తి నేడు కూటమి ప్రభుత్వాన్ని, నాయకులపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, సురేష్, రవి పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు కుయుక్తులు పన్నుతున్నారు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రములో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మండలంలోని వైసీపీ నాయకులు కుయుక్తులు పన్నుతున్నారని టీడీపీ మండలఅధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు. మండలంలోని తల్వాయిపాడు గ్రామలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఒక్క పెళ్లకూరు మండలంలో వైసీపీ నాయకులు పోరుబాట పేరుతో ఉద్యమాలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీ అభివృద్ధి ఏమైనా జరిగిన దాఖలాలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. ప్రజలకు పథకాల రూపంలో రూ.10లు ఇచ్చి రూ.100లు అధికధరల రూపంలో పెంచి వసూలు చేసిన ఘనత మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్నీ అప్పుల ఊబీలో ఉంచారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,టీడీపీ నాయకులు సిద్దులయ్య నాయుడు,మురళి నాయుడు, సత్యంరాజు, మెరుం చంద్ర, రాపూరు పరుశురాం పాల్గొన్నారు.

## ఓటర్ల దినోత్సవం పై వ్యాసరచన పోటీలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి ఆవరణములో ప్రభుత్వ ఆదేశానుసారం మండల స్థాయిలో అన్ని పాఠశాలల విద్యార్థులకు ఈనెల 25న జరగబోవు ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దేశం యొక్క అభివృద్ధిలో ఓటు యొక్క పాత్ర అనే అంశం పైన వ్యాసరచన పోటీలు వకృత్వపు పోటీలు క్విజ్ మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుతారు ఏ ప్రజాస్వామ్య దేశానికి అయినా ఆ దేశ అభివృద్ధిలో ఓటు కీలకపాత్ర పోషిస్తుంది. ఒక రాజకీయ నాయకుడిని అందలమెక్కించాలన్న ఆధః పాతాళానికి పడేయాలన్న ఓటే కీలకము అలాంటి ఓటును అనాలోచితంగా బాధ్యతారహితంగా వినియోగిస్తే ప్రజాస్వామ్య ఆశయాలే ప్రశ్నార్థకంగా మారుతాయని తెలియజేశారు. విద్యార్థులు ఇప్పటినుండే ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఉద్దేశంతోనే ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, సురేంద్ర, మురళి, ఈశ్వర్, మధుసూదన్ రెడ్డి, కవిత, సుమిత్ర, వెంకటేష్, సుధాకర్, శ్రీనివాసన్, రామకృష్ణ, పరిమళ పాల్గొన్నారు.



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వివరాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21వ తేదీ నుండి మార్చి ఆరో తేదీ వరకు జరుగుతాయని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ టి బాపిరెడ్డి తెలిపారు. మొదటి రోజు ఫిబ్రవరి 21 తేద శుక్రవారం శ్రీకన్నప్ప ద్వజారోహణం, అంకురార్పణ. రెండవ రోజు 22 తేదీ శనివారం (దేవరాత్రి) శ్రీస్వామి వారి ద్వజారోహణం , అంబారి ఉత్సవం. మూడవ రోజు తేది 23 (భూత రాత్రి) ఆదివారం 2 వ తిరునాళ్ళు భూత శుకువారం. నాల్గవ రోజు తేది 24 (గాంధర్వ రాత్రి) సోమవారం 3 వ తిరునాళ్ళు (రావణబ్రహ్మ వాహనము ) ఐద వ రోజు తేది 25 ( నాగ రాత్రి) మంగళవారం నాలుగవ తిరు నాళు (శేష వాహనం) ఆరవ రోజు తేది 26 (మహా శివరాత్రి) బుధవారం మహాశివరాత్రి నందిసేవ (రాత్రికి లింగోద్భవం) ఏడవ రోజు తేది 27 (బ్రహ్మ రాత్రి) గురువారం రథోత్సవం (ఉదయం) తెపోత్సవం (రాత్రి) ఎనిమిదవ రోజు తేది 28 (స్కంద రాత్రి) శుక్రవారం శ్రీవార్ల కళ్యాణోత్సవం. తొమ్మిదవ రోజు తేది మార్చి 1 (ఆనంద రాత్రి) శనివారం శ్రీసభాపతి కల్యాణం. పదవ రోజు తేది 2 (ఋషి రాత్రి) అదివారం కైలాస గిరి ప్రదక్షిణ (కొండ చుట్టు) పద కొండవ రోజు తేది 3 (దేవ రాత్రి) సోమవారం తీర్థవారి ద్వజావరో హణం. పన్నెం డవ రోజు తేది 4 మంగళవారం పుర వీధుల పల్లకీ సేవ. పదమూ డవ రోజు తేది 5 (మోహ రాత్రి) బుధవారం ఏకాం త సేవ. పదనా ల్గవ రోజు తేది 6 గురువారం శాంతి అభిషేకం, నిత్య ఉత్సవం ఆరంభం సుప్రభాత సేవ ప్రారంభం అవుతుందని తెలిపారు.

## హథిరాంజీ మఠాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** హథిరాంజీ మఠాన్ని బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంధర్శించారం 120 ఏళ్ళ కిందట బిల్డింగ్‌ను నిర్మించినట్లు ఇంజినీరింగ్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మఠం బిల్డింగ్ పటిష్టతపై నిపుణాలు ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు నరసింహ యాదవ్, రాజా రెడ్డి, వరప్రసాద్, కార్పొరేటర్లు నరసింహాచ్చారి, ఆర్సీ మునికృష్ణ, నైనార్ శ్రీనివాస్, సునీల్ చక్రవర్తి, కోదండ, సుధా, కేఎంకే లోకేష్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







## గుడిమల్లం ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం పరశురామేశ్వరాలయాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వారికి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి ఆశీర్వచనం అందించారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు గుడిమల్లం ఆలయం ప్రసిద్ధత గురించి జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ కు వివరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గుడిమల్లంలోని పరమేశ్వర ఆలయం అతి పురాతన ఆలయం అని ఈ ఆలయమును ఇంకా అభివృద్ధి లోకి తీసుకొని రావడం వలన పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతుందని, ఆలయ విశిష్టత గురించి ఇంకా ప్రాచుర్యం పెరుగుతుందని అన్నారు. రాబోయే శివరాత్రికి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



## అమరవీరునికి ఎమ్మెల్యే గురుజాల అశ్రునివాళి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదులతో జరిపిన పోరాటంలో వీరమరణం చెందిన వీర జవాన్ పంగల కార్తిక్ భౌతికకాయానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నివాళి అర్పించారు. బుధవారం ఉదయం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్‌తో కలిసి వీర జవాన్ స్వగ్రామం బంగారుపాలెం మండలం రాగిమానుపెంట గ్రామానికి వెళ్లి.. కార్తిక్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్తీక్ తల్లి దండ్రులు వరదరాజులు, సెల్వి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జిజేఎం చారిటబుల్ ఫౌండేషన్ తరపున యాభైవేల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చూడ చైర్మన్ కటారి హేమలత, బంగారుపాళ్యం మండల నాయకులు జయప్రకాష్ నాయుడు ఇతర తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర భవిష్యత్తుకు శ్రమిస్తున్న యువనేత నారా లోకేష్ : మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యశాఖ మంత్రి నారా లోకేష్ విజనరీ లీడర్.ప్రపంచ ప్రఖ్యత స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో ఎంబీఏ చదివి నారా లోకేష్ తండ్రిబాటలో ప్రజాసేవ వైపు మొగ్గు చూపారు అని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.రాష్ట్ర సంక్షేమాభివృద్ధి కోసం తండ్రి చేస్తున్న ప్రయత్నాల్లో తన వంతు సహాయసహకారాలు అందిస్తూ ముందుకు కొనసాగుతున్నారు అన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలే కాకుండా పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని సంకల్పించిన యువనేత నారా లోకేష్ దేశంలో ఏ రాజకీయ పార్టీలో లేనటువంటి కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు. కష్ట కాలాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలను పార్టీ తరపున ఆదుకునే బృహత్తర కార్యక్రమంతో కార్యకర్తలో ధైర్యాన్ని, భరోసాను నింపారు. తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీని బలోపేతం చేయడంలో తనదైన శైలిలో సేవలందించారు. 2014-19 మధ్య కాలంలో ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసి గ్రామాల్లో సీసీ రోడ్ల తో గణనీయమైన మార్పులు తెచ్చారు, 25 వేల కిలోమీటర్ల సీసీరోడ్లు నిర్మించారు. గ్రామాల్లో 30 లక్షల ఎల్ఈడీ వీధి దీపాలతో విద్యుత్ వెలుగులు నింపారు. 2019-24 మధ్య రాక్ష సుల పాలనతో నష్టపోతున్న రాష్ట్ర భవిష్యత్తును నిలబెట్టడం కోసం సుదీర్ఘమైన పాదయాత్ర (యువ గళం) కు శ్రీకారం చుట్టి, వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో బలమైన పాత్ర పోషించారు. పాద యాత్ర సమయంలో ఎదురైన ఆటంకాలు, అవరోధాలను అలవో కగా ఎదుర్కొంటూ లక్ష్యాన్ని చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి వర్యులుగా బాధ్యతలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం శ్రమిస్తున్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. జీఓ 117ను రద్దు చేయడంతో పాటు, స్కూళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పెద్దపీట వేయడమే కాకుండా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగులు నిర్వహించి విద్యార్థుల





భవిష్యత్తును కాపాడేందుకు నూతన విధానాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ప్రపంచస్థాయి దిగ్గజ సంస్థలను ఏపీకి తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషించారు. మరిన్ని తీసుకురావడానికి నేడు దావోస్ పర్యటనలో తీవ్రమైన కృషి చేస్తున్నారు. అన్నింటినీ మించి దేశ చరిత్రలో నిలిచిపోయేలా తెలుగుదేశంపార్టీకి కోటికి పైబడి సభ్యత్వాలను సాధించడంలో లోకేష్ ఘన విజయం సాధించారు. కార్యకర్తలకు బీమా అందించేందుకు విప్లవాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారు. రాష్ట్ర పురోభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు యువనేత, డైనమిక్ మినిస్టర్ శ్రీ నారా లోకేష్ సేవలను వర్ణించాలంటే లెక్కలేనన్ని ఉన్నాయి అన్నారు.రాష్ట్ర యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు శ్రమిస్తున్న యువనేత నారా లోకేష్ ఇలాంటి ఎన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని అన్నారు.

# ప్రతి గ్రామంలోనూ పండగ వాతావరణం

### - నగరి ఎమ్మెల్యే గాలి భాను

**నగరి మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి అందించే అభివృద్ధి పనులతో ప్రతి గ్రామంలోనూ పండగ వాతావరణం కనబడుతోందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తెలిపారు. నగరి మండలంలో సుమారుగా 1 కోటి 10 లక్షల వ్యయంతో పలు గ్రామాలలో 13 సీసీ రోడ్లను, 8 గోకులం షెడ్లను గొప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేతల ప్రభుత్వమని చెప్పిందే చేస్తోందని ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మునెపెన్నడు లేని విధంగా అందించే సంక్షేమ పథకాల, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పండగ వాతావరణం కనబడుతోందని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సీసీ రోడ్లు, గోకులం షెడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధి దీపాలు అన్ని మౌలిక సదుపాయాలు కల్పనలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి నోట టిడిపి అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులపై మాట్లాడుకుంటున్నారని గత వైసీపీ ప్రభుత్వంలో ఇలా ఎన్నడూ జరగలేదని తెలిపారు. అలాగే రాష్ట్రానికి వివిధ కంపెనీల నుండి పెట్టుబడుల వెల్లువులా వస్తున్నదనే, ఇదంతా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్, పవన్ కళ్యాణ్ చలవే తెలిపారు.



## గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు!

### - కన్నెత్తి చూడలేని స్థితిలో ఎక్సైజ్ శాఖ ...

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజక వర్గంలోని సూళ్లూరుపేట, తడ, దొర వారిసత్రం, మండలాల్లో ఏ గ్రామంలో చూసిన దళిత వాడల్లో వీదికి ఒకటి బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. మధ్యం షాపుల యజమానులు అంతా సిండికేట్ గా ఏర్పడి పేదలను లక్ష్యంగా చేసుకుని పేదల సొమ్మును మధ్యం రూపంలో సొమ్ము చేసుకొంటున్నారు. ఇంత జరుగు తున్నప్పటికి ఎక్సిజ్ శాఖ అధికారులు పట్టించుకొనే స్థితిలో లేరని గ్రామంలో ఉన్న మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు కూలి పనికి పోతే 300 రూపాలు అందులో 150 రూ ముందుకి మిగిలిన 150 రూపాయి లు భార్య చేతిలో పెడతారు . ఉదయాన్నే లేచి నీళ్ళు త్రాగాలి కాని బెల్టు షాపులు అందుబాటులో ఉన్నప్పుడు నీళ్ళకు బదులు మధ్య 0 వైపు చూపు పడటంతో భార్య చేతిలో పెట్టిన ఆ చిల్లర లాక్కోని మధ్యం సేవిస్తూ తమ జీవితాలను నాశనం చేసుకొంటున్న గ్రామీణ ప్రజలు దీంతో పల్లె ప్రజలు మాగ్రాల్లో బెల్టు షాపులు వద్దు మహా ప్రభో అంటూ ఆ శాఖ అధికారులు కు పోన్ లు చేసిన పట్టించు కోవడం లేదని వాపోతున్నారు. బెల్టు షాపులు నిర్వహాలు 90 రూ. బాటిల్ 120 రూ. 150 రూ 200 పెట్టి అమ్ముకొంటూ దోచుకుంటున్నారు. మరి కొన్ని గ్రామాల్లో ఏకంగా లక్షల రూపాయలతో వేలం పాటల ద్వార పాడుకొని పెత్తనం చెలా ఇస్తున్నారు. ఇక నైనా సంబందిత అధికారులు చొరవ తీసుకొని గ్రామాల్లో బెల్టు షాపులను తొలిగించి పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వ తగు చర్యలు తీసుకోవాలని తమ ఆ లేదనను వ్యక్తం చేస్తున్నారు.

# ఆహ్లాదకర వాతావరణంలో చదువుకునేలా బాలికల సాంఘిక సంక్షేమ కళాశాల ఏర్పాట్లు

- బాలికలు నెలకు కాస్మొటిక్ చార్జీలు కింద రూ. 250 అందిస్తాం : జిల్లా కలెక్టరేట్ డా. ఎస్ వెంకటేశ్వర్
- కార్పొరేట్ వసతి గృహాలకు దీటుగా ఆదర్శ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాలను తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బాలికలు ఆహ్లాదకర వాతావరణంలో చదువుకునేలా సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు చేయడం జరిగిందని, బాలికలు బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టరేట్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య తో కలిసి వసతి గృహాలును తనిఖీ చేశారు. అనంతరం వసతి గృహంలో మరుగుదొడ్లు, డైనింగ్ తదితర పరిసరాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పట్టణంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంను గత నెల శాసన సభ్యులు తనిఖీ చేసినప్పుడు అక్కడ పరిస్థితులు చాలా ధయనీయంగా ఉన్నాయని, తను సొంతంగా పనులు ప్రారంభించి అక్కడ ఉన్న విద్యార్థులకు 48 రోజులలో వసతి గృహంలో ఉన్నటువంటి టాయిలెట్స్, రూమ్స్, కిచెన్ , అన్నింటిని సకల వసతులతో సమకూర్చి , అనుకున్న సమయం కంటే ముందుగానే పనులను పూర్తి చేశారని, విద్యార్థులందరినీ కూడా ప్రశాంత వాతావరణంలో చదువుకోవడానికి వీలు కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ఈ రోజున హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారికి కావలసినవి అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు కావలసినటువంటి కంప్యూటర్లు, బెడ్లు, వాష్ ఏరియా, 24 గంటల ఇంటర్నెట్ సదుపాయం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తిరుపతి జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు 6 కోట్ల నిధులను మంజూరు చేసిందని అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తిలోని ఒక సాంఘిక సంక్షేమ హాస్టల్ ని సకల వసతులతో కూడినటువంటి ఆదర్శ వసతి గృహంగా తీర్చిదిద్దారని, జిల్లాలోని మిగిలిన వసతి గృహాలను కూడా ఇదే తరహాలో చేసే విధంగా ఒక కార్యాచరణ మొదలు పెడతామని అన్నారు. సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహమును ఆదర్శ వసతి గృహంల తీర్చిదిద్దిన శ్రీ కాళహస్తి ఎమ్మెల్యేకి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాళహస్తిలో నేను ఒక నెల కిందట సాంఘిక సంక్షేమ బాలికల వసతినీ తనిఖీ చేయగా ఒకప్పుడు అత్యంత దయనీయంగా ఉండేదని. రెండు నెలలు లోపు హాస్టల్ లోని మౌలిక వసతులను చక్కదిద్దాలని ఆదేశించగా నిర్దేశించిన సమయం కంటే ఒక నెల ముందుగానే వసతి గృహంను అన్ని వసతులతో తీర్చిదిద్దారని నేడు కలెక్టర్ ని ఆహ్వానించి వారిచే వసతి గృహం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వసతి గృహంను సందర్శించి ఆంధ్రప్రదేశ్ లోనే అన్ని అత్యధిక వసతులతో కూడిన కంప్యూటర్లు, బెడ్లు, ఆర్వో ప్లాంట్లు, వాషింగ్ ఏరియా, కిచెన్ ఏరియా వంటివి సమకూర్చి బెస్ట్ మోడల్ హాస్టల్గా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. శ్రీకాళహస్తిలో ఏడు హాస్టల్లో ఇదే స్థితిలో ఉన్నాయని, అందులో ఇప్పటికీ నాలుగు హాస్టల్లకు మరమ్మత్తులు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన మూడు హాస్టళ్లను కూడా ఇదేవిధంగా మోడల్ హాస్టల్ గా తీర్చిదిద్దుతమని , రేపు జరగబోతున్న నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఈ మోడల్ హాస్టల్ ను వారికి బహుమానంగా ఇస్తున్నానని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులు మనందరిపై ఉండాలని శ్రీకాళహస్తిని అభివృద్ధి చేసే భాగ్యాన్ని నాకు ఇచ్చినందుకు, నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ శ్రీకాళహస్తి రూపురేఖల్ని మార్చి మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వసతి గృహం దయచేసి స్థితిలో ఉందని, సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడే వాళ్ళమని ఈ విషయం ఎమ్మెల్యేకి తెలుపగా వెంటనే స్పందించి వసతి గృహమును రూపురేఖలు మార్చి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ఇంకా మరిన్ని వసతులు కల్పించమని విద్యార్థులు అడగగా జిల్లా కలెక్టర్. ఎమ్మెల్యే వెంటనే పనులు పూర్తి చేసి పూర్తి స్థాయిలోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహం బాలికలు వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**– తిరుపతి జిల్లా మెడికల్ అండ్ డ్రగ్స్ అధికారిణి రీతూ హెచ్చరిక**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడే వారికి ఔషద (మందుల షాప్) దుకాణాదారులు కాలం చెల్లిన మందులు విక్రయించడం నేరమని, అలాంటి వారి పై కఠిన చర్యలు ని తిరుపతి జిల్లా రూరల్ మెడికల్ అండ్ డ్రగ్స్ అధికారిణి రీతూ హెచ్చరించారు. బుధవారం పుత్తూరులోని కే పి ఫంక్షన్ హాల్ లోఔషదాలు, మందుల విక్రయదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిషేదిత మందులు విక్రయిస్తే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వ అనుమతి లేని మందులు విక్రయించడం తగదన్నారు. హెచ్ వన్ షెడ్యూల్ డ్రగ్స్ విక్రయించడానికి డాక్టర్ అనుమతితోపాటు, తగు రిజిస్టర్ లో నమోదు చేయాలి.తమ పరిశీలినలో అనుమతి లేని మందులు దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జనరల్, జనరిక్ మందులు విక్రయించే విధానంపై, కాలం చెల్లిన మందులు వున్నాయో..? లేదో ఒకసారి గుర్తించి విక్రయించాలనే అంశాలుపై అవగాహన కల్పించారు. అలాగే ఫార్మాసిస్ట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ఫార్మాసిస్ట్ ధ్రువీకరణ పత్రాన్ని రెన్యూవల్ చేసుకోవాలన్నారు. ఔషద దుకాణపు యజమాని కనీస విద్యార్హత కలిగి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వుండాలన్నారు. ప్రతి బిల్లుపై ఎం ఆర్ పి ధరలు వున్నాయో లేదో సరి చూసుకోవాల్లన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు రత్నం, సెక్రటరీ రామ్ గుప్తా, ట్రెజరర్ నరసింహారావు.పుత్తూరు మెడికల్ అండ్ డ్రగ్స్ అసోషియేషన్ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు నరసింహులు, అసోషియేషన్ సభ్యులు, ఔషద దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్
## వెలిగిన మినుకు మినుకు లైట్లు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామపంచాయతీలో 8 వవార్డులో ఒకచోట, 9 వ వార్డులో ఒకచోట వీధిలైట్లు మినుకు మినుకు మంటూ మిణుగుర బూసిలా మలుగుతున్నాయి.ప్రస్తుతం పశ్చిక ఎక్కువగా ఉండటం పాములు ఎక్కడ బడితే అక్కడ వస్తుండటం ఎప్పుడు ఎటువంటి సంఘటన జరుగుతుందోనని గ్రామస్తులు అణునిత్యం భయపడుతున్నారు. కావున సంబందిత అధికారులు మినుకు,మినుకు మంటున్న లైట్లను బాగా మలిగేటట్లు,అలాగే కొన్ని చోట్ల లైట్లు మలగడం లేదు వాటిని కూడా మలిగే విధముగా తయారు చేయగలరని ప్రజలు కోరుతున్నారని నేటి దిన పత్రిక సూర్యలో ప్రచురితమైన వార్తకు స్పందన వచ్చి బుధవారం ఉదయాన్నే వీధిలైట్లు తయారుచేశారు. గ్రామస్తులు నేటి దినపత్రిక సూర్యకు కృతజ్ఞతలు తెలిపారు.


సూర్య
చిత్తూరు | తిరుపతి

మినుకు మినుకు మంటున్న వీధిలైట్లను బాగు చేయండి

చౌడేపల్లి మేజర్‌న్యూస్: మండలంలోని చారాల గ్రామపంచాయతీలో 8 వ వార్డు, 9వ వార్డులో వీధిలైట్లు మినుకు మినుకుమంటూ వెలుగుతున్నాయి. దీంతో అక్కడి వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పచ్చిక ఎక్కువగా ఉండడంతో విషపురుగులు తిరుగుతుంటాయి. బయటకు వస్తే ఎక్కడ అవి కుడతాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మినుకు, మినుకుమంటున్న లైట్లను బాగా చేసి వెలిగేటట్లు చూడాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



## అమరవీరునికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**– వీరజవాన్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారాలు అందిస్తాం**
**– కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో జరిగిన భీకర పోరాటంలో మరణించిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం వీర జవాన్ కార్తీక్ కు తన స్వగ్రామమైన బంగారుపాళ్యం మండల, ఎగువ రాగిమానుపెంటలో అధికారిక లాంఛనాలతో నిర్వహించిన అంత్యక్రి యలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కే.మురళీ మోహన్, గురజాల జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర జవాన్ కార్తీక్ యాదవ్ కాశ్మీర్ సరిహద్దుల్లో ఆదివారం ఉగ్రవా దులతో పోరాడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మరణించారని, వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా నిలిచి పూర్తి సహకారం అందించడానికి ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం పోరాడాలన్న యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. వీర జవాన్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. కార్తీక్ కుటుంబం వ్యవసాయంపై ఆదారపడి జీవించేవారని వారి కుటుంబానికి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం తరపున అందించే చర్యలు చేపడతామన్నారు. పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం చేసిన త్యాగం యువతకు ఆదర్శమని తెలిపారు. అమర జవాన్ మరణం అతని కుటుంబానికి తీరని లోటని, కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలో ఉన్నారని, కార్తీక్ మరణ వార్త తెలిసిన వెంటనే అతని వీరమరణం వృధా పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారని తెలిపారు. వీర జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఎగువరాగిమానుపెంటలో కార్తీక్ కుటుంబం నివాసం ఉంటున్న కాలనీకి వీరజవాన్ కార్తీక్ పేరు పెట్టేలా పంచాయతీ తరపున తీర్మానం చేయడం జరిగిందని, అతను చదువుకున్న పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

## టీటీడీకి విరాళంగా మరో కియోస్క్ యంత్రాన్ని అందించిన ఎస్‌బీఐ




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయానికి బుధవారం సాయంత్రం కియోస్క్ యంత్రాన్ని ఎస్ బి ఐ విరాళంగా అందించింది. క్యూ ఆర్ కోడ్ యంత్రంతో యూపిఐ మోడ్ లో రూ. లక్ష వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చు. ఇప్పటికే ఎస్ బిఐ 5 కియోస్క్ యంత్రాలను అందించగా, వాటిని తిరుమల, తిరుపతి, దేవుని కడపలలో టిటిడి వినియోగిస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణ రెడ్డి, ఎస్‌బిఐ డిజిఎం లేఖా మీనన్, ఆర్ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన హరిచౌహాన్ నాయక్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్య పైన త్వరగా పరిష్కరించాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మంత్రివర్యులు స్పందిస్తూ త్వరలోనే ఎస్సీ ఎస్టీ కమిషన్ జాయింట్ కమిటీ నీ నియమించి ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడే హరి చౌహన్ నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**తిరుపతి , మేజర్‌న్యూస్:** రూరల్ మండలం బ్రాహ్మణ పట్టు సచివాలయం నందు బుధవారం సచివాలయం సిబ్బంది సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక రోజు రోజుకి ప్రజాదరణ పొందుతుందని, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా నడుస్తుందన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన సుబ్బయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనార్థ స్టేట్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బోరగం. శ్రీనివాసులు విచ్చేశారు. వారికి తిరుపతి జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం సుబ్బయ్య ఘన స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వెర్రి రమేష్. పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వజ్రం కిషోర్. జిల్లా ఎస్టీ విద్యార్థుల సంఘం నాయకుడు సురేష్‌నాయక్ పాల్గొన్నారు.



## ఎస్ఐ రాజేంద్రన్ మృతికి ఎమ్మెల్యే నివాళులు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఊత్తుకోట ఎస్సై రాజేంద్రన్‌కు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం ఘనంగా నివాళలు అర్పించారు. పిచ్చాటూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏపీ పోలీసులు 15 రౌండ్లు కాల్పులు జరిపి ఊత్తుకోట ఎస్సై రాజేంద్రన్‌కు పోలీసు మర్యాదలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా తమిళనాడు పోలీసులు పాల్గొన్నారు.

## గుడివారిపల్లిలో పశువైద్య శిబిరం

**పాకాల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గాదంకి పంచాయతీ గుడివారిపల్లిలో పశు సంవర్ధక శాఖ ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి విచ్చేశారు. గ్రామంలో ఉన్నటువంటి 105 పశువులకు పిడుదుల మందు పిచికారి చేసి,35 మేకలకు, దూడల కు, పశువులకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది.గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. పాకాల జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డి, గాదంకి మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి చేతుల మీదుగా పశువులకు సంబంధించిన ప్రభుత్వం తరఫున ఉచిత మందులు పంపిణీ చేశారు.పశువులకు స్ప్రే మందు చేశారు.ఉచిత పశు వైద్య శిబిరాల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి రవి, పాకాల మండలం పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ వి.శ్రీధర్, కె.ఓడ్డేపల్లి పశు వైద్యాధికారిని జి.మోహన కుమారి, పశుసంవర్ధక సహాయకులు కేజీ అనిల్ కుమార్, ఎస్.సరిత, పి.ఆనంద్, సి.ముని శంకర్, సుధాకర్ తదిరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

**– విద్యాశాఖ అధికారి ప్రసాద్**



**యాదమరి, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత పరిధిలో సాధించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది అని మండల విద్యాశాఖ అధికారులు రుక్మిణి, ప్రసాద్ తెలిపారు బుధవారం కె.గొల్ల పల్లె ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు రుక్మణమ్మ, హెచ్.ఎల్.ఎన్.ప్రసాద్ పర్యవేక్షించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, మరియు శిక్షణ తరగతులు , మూడు నెలల కాలంలో విద్యార్థులను అన్ని రకాలుగా పరీక్షలకు తర్ఫదు చేసే విధంగారో 100 రోజుల ప్రణాళిక నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసినారు. విద్యార్థులు బాగాచదువుకొని, తల్లిదండ్రులకి,ఉపాధ్యయులకి,బడికి, మంచిపేరు తీసుకువచ్చి, సంతోషింపచేసే విధంగా ఉండాలి అని వారు తెలియజేసినారు.ఈకార్యక్రమం హెచ్.యం ఎ.పి లలిత. సమక్షంలో జరిగింది.ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కనకాచారి, నరసింహ రెడ్డి, మురలీధర్ ,యం.భారతి, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో కెవిఎన్ కుమార్ అన్నారు. బుధవారం మెడ్జ్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన నాణ్యతను, వసతుల కల్పన, శిక్షణలో బోధిస్తున్న అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణలో 24 గంటలు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదిలో అన్వయించాలన్నారు. ఈ బ్యాచ్ లో తిరుపతి జిల్లాకి చెందిన 301 ఉపాధ్యాయులు శిక్షణా తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో శివశంకరయ్య, అసిస్టెంట్ ఏఎంఓ మధు , ఎంఈఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలకు తరలిరండి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ 42 వ జన్మదిన వేడుకల మండలం లోని కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉదయం 11 గంటలకు కేక్ కటింగ్ అనంతరం జన్మదిన వేడుకలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు జరగబోయే జన్మదిన వేడుకలకు వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## నిరుద్యోగ యువతకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఉన్నత చదువులు చదివిన తిరుపతి, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు"శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్"వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈనెల 24వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 1-30 గంటలకు స్థానిక తనపల్లి క్రాస్ వద్దగల తాజ్ హోటల్ నందు ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు. దీనికోసం 18 నుంచి 28 సంవత్సరాల లోపు యువత అర్హులని,ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు,పదవ తరగతి మార్క్ లిస్ట్, ఇంటర్ మార్క్ లిస్ట్,రేషన్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో,వ్యక్తిగత మొబైల్ నెంబర్ అవసరపడతాయన్నారు.కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాల కోసం అవసరమైన ఇంగ్లీష్,కార్పొరేట్ సంస్థలకు సంబంధించిన నైపుణ్యం (స్కిల్స్) అలాగే కంప్యూటర్ శిక్షణ ఉచితంగా 45 రోజులు పాటు ఇచ్చి,కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగం కల్పించబడుతుందని ఆయన వివరించారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9000469989 (శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్) నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఏఎన్ఆర్ సినీ వినీలాకాశంలో నిరంతర శక్తి

**– అక్కినేని అభిమాన సంఘం నాయకుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) సినీ వినీలాకాశంలో ఒక వ్యక్తి కాదని, అతను ఒక నిరంతర శక్తి అని అక్కినేని నాగేశ్వరరావు అభిమాన సంఘం నాయకుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. బుధవారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ఏఎన్ఆర్ 11వ వర్ధంతిని పురస్కరించుకుని ,అక్కినేని అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు ఎటువంటి పాత్రలోనైనా అవలీలగా ఒదిగిపోయి తన నటనా చాతుర్యాన్ని అభిమానులకు ప్రదర్శించిన మహా నటుడని కొనియాడారు. అటువంటి మహా నాయకుడి జయంతి అలాగే వర్ధంతిని ప్రతి ఏడాది ఆయన అభిమానుల మధ్య నిర్వహించుకోవడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఏఎన్ఆర్ అభిమాన సంఘం నాయకుడు గోపీనాథ్ మాట్లాడుతూ ఏఎన్ఆర్ అనే వ్యక్తి సినీ చరిత్రలో ఒక నిఘంటువు అని,దేశ చరిత్రలో గర్వించదగ్గ కథానాయకుడని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అక్కినేని అభిమాన సంఘం నాయకులు బాలరాజు, వేణు, ప్రసాద్, రమణ, చంద్ర, జగన్నాథం, కేశవులు, చంద్ర పాల్గొన్నారు.




## బాలికల భద్రత, ఆరోగ్యం, విద్యపై పోస్టర్ ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫోరం వారి ఆర్థిక సౌజన్యంతో శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహ మూర్తి చేతులు మీదుగా బాలికల భద్రతను గురించి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.నారాయణ మాట్లాడుతూ బాలికలు బంగారం వారి బాల్యాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈనెల 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య, రమేష్, ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సుభాష్ చంద్రయ్య, ప్రభాకర్, సిబ్బంది రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** టీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ (సిఐటియు) 2025 వ సంవత్సర డైరీని బుధవారం కార్యనిర్వహణాధికారి శ్యామల రావు చే ఆవిష్కరించడ మైనది. ఈ డైరీలో ఉద్యోగులకు సంబందించిన సర్వీస్ మేటర్స్, టీటీడీకి సంబంధిచిన చరిత్ర,సేవలు తదితర విషయాలను పొందు పరచడం జరిగినది. ఈ కార్యక్ర మంలో టీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్(సి ఐ టి యు) గౌరవ అధ్యక్షులు గో ల్కొండ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాటా గుణ శేఖర్, ట్రెజరర్ ఎన్ పద్మనాభం, కార్యవర్గ సభ్యులు, డి రవికుమార్, నరేష, బి హనుమంత్ రెడ్డి, శ్రీలక్ష్మి, వి ఆదిలక్ష్మి, ప్రతిభా భారతి, మురళి మోహన్, చుక్కలింగం, ముని కిరణ్ కుమార్, కుమార్, ఎంపీ సుబ్రహ్మణ్యం రెడ్డి, శివయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు



## సెవెన్ హిల్స్ విద్యార్థులకు అభినందనలు వెల్లువ




**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులను పలువురు అభినందించారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో జరిగిన వక్తృత్వ పోటీలలో ప్రథమ కన్సోలేషన్ బహుమతులు కైవసం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీరంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం, సుమలత, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సమన్వయంతో పటిష్టంగా ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



6వరకు వైభవంగా జరుగుతాయన్నారు. అధికసంఖ్యలో భక్తులు వస్తారని వారికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి ఎటువంటి మంచి అనుభూతితో దర్శనం కల్పిస్తూ ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సులభంగా దర్శనం చేయించుటకు భక్తులకు ఇబ్బంది లేకుండా ఆన్లైన్ టిక్కెట్లు అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని అన్నారు. క్రౌడ్ మేనేజ్మెంట్ దృష్ట్యా సిసి కెమెరాలు డ్రోన్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు సౌకర్యార్థం ఆదనంగా ఉచిత బస్సులు తిరుపతి, వెంకటగిరి నాయుడుపేట, తదితర ప్రదేశాల నుంచి ఏర్పాట్లు ఉన్నాయన్నారు. మాడవీధుల లో తొమ్మిది చోట్ల హారతి సమయంలో క్రౌడ్ మేనేజ్మెంట్ దృష్ట్యా ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు నిర్మూలన దిశగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, బాల్య వివాహాలకు ఎవరైనా పాల్పడితే వారికి కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. మునిసిపల్ శాఖ సమన్వయంతో పూర్తిస్థాయిలో ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. పోలీస్ శాఖ ఎలాంటి చిన్నపాటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు, భక్తులకు భద్రత, పార్కింగ్, వాహనాల మళ్లింపు వంటివి చూడాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ప్రతి చోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వలన భక్తులకు దర్శనం, ఏర్పాట్లు వంటి సమాచారం పూర్తిగా తెలుస్తుంది. పర్యాటక ప్రదేశాలు మరియు బస్టాండ్ లో త్రాగు నీరువసతి మరుగుదొడ్లు ఉండేలా సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలన్నారు. అధిక సంఖ్యలో దర్శనం కోసం భక్తులు రావడం జరుగుతుందని ఆలయ ప్రాంతాలలో పర్యాటక శాఖను ప్రోత్సహించే దిశగా కలంకారి, వంటి ఏర్పాటు ఉండాలన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్, పోలీస్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేసి ప్రతి ఒక్కరు చేయాలి అన్నారు. మహాశివరాత్రి రోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, ప్రత్యేక బందోబస్తు, భద్రత కట్టుదిట్టం. చేయాలని తెలిపారు. మెడికల్ క్యాంపులు, 108 అందుబాటులో వుండాలని అన్నారు. వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఉండేలా చూడాలి. బ్రహ్మోత్సవాలు సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి దృష్ట్యా బ్రహ్మోత్సవాలు సమయంలో చిన్న అవాంతరాలు సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. విఐపి దర్శనాల కంటే సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సీసీ కెమెరాలు, డ్రోన్ మానిటరింగ్ ఉంటుంది అని తెలిపారు. బ్రహ్మోత్సవాల మొదలు ముగింపు వరకు 24 గంటలు త్రాగు నీరువసతి ఏర్పాటు, అత్యవసర వైద్య సిబ్బంది, మెడికల్ క్యాంపులు , వీల్ చైర్స్, స్ట్రెచ్ అందుబాటులో ఉంటాయన్నారు. మీడియా మిత్రులకు ప్రత్యేక మీడియా పాయింట్ ఉంటుందని, వీఐపీ దర్శనం కోసం వచ్చిన వారు వారే మీ దగ్గరకి వచ్చి ఫొటోస్ తీసికొనేల ప్రణాళికలు రూపొందిస్తున్నాము అన్నారు. వీఐపీ దర్శనం కోసం ప్రత్యేక స్లాట్స్ ఉంటాయని చెప్పారు. మహాశివరాత్రి ఉత్సవాలు బారత్, ప్రపంచ వ్యాప్తంగా అందరికీ తెలిసేలా ఈ సారి ఏర్పాట్లు ఉంటాయని అన్నారు. టిక్కెట్లు బుక్ చేసుకునేందుకు బార్ కోడింగ్ స్కాన్ ద్వారా ఉంటుందనీ అన్నారు. అందుకోసం వివిధ కౌంటర్ లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలు ఈవో సమన్వయంతోబ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరిగేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా వీక్షించేలా ఉంటాయని తెలిపారు. ఆలయ ఈ ఓ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మార్చి 6వతేదీ వరకు వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తూ దర్శనం కల్పించేలా క్యూలైన్‌లు ఉంటాయన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలలో లైటింగ్, మరుగుదొడ్లు, సూచిక బోర్డులు పటిష్టంగా ఉండేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, మనోహర చారి, వెంకటరావు రావు, ఆర్ డి ఓ భానుప్రకాశ్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# అమాయకుల్ని మోసం చేస్తూ రూ.కోట్లు దోచుకుంటున్న ముఠా అరెస్ట్

**ఒక ముద్దాయి అరెస్టు, అతని వద్ద నుంచి రూ.24.5 లక్షలు నగదు, రెండు సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్‌లు, ఒక కారు, 16 గ్రాముల బంగారు స్వాధీనం**

**ముద్దాయి అకౌంట్లోని రూ.26లక్షల నగదు నిలుపుదల**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.యన్. మణికంఠ చందోలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం తిరుపతి నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి నగరానికి చెందిన సీనియర్ సిటిజన్ సుమారు 65 సంవత్సరాలు వయసు కలిగిన మహిళ తన ఇంటిలో ఉండగా వాట్సఅప్ ద్వారా ఒక వీడియో కాల్ రాగా, అవతల వ్యక్తి తనను తాను ఢిల్లీ సిబిఐ అధికారులమని చెప్పి రూ. 200 కోట్లు మనీ ల్యాండరింగ్ కేసు జరిగిందని, బాధితురాలు పేరు మీద ఉన్న బ్యాంక్ అకౌంట్ ను చట్ట వ్యతిరే కార్యకలాపాలకు వినియోగిస్తూ లావాదేవీలు జరుపుతున్నారని అందువలన అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురి చేసి, వివిధ అకౌంట్లకు ఆమె నగదు ట్రాన్స్ఫర్ చేస్తే వాటిని పరిశీలించి సదరు డబ్బులు మనీలాండరింగ్ కేసులో ఇన్వాల్వ్ కాకపోతే రిలీజ్ చేస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె వద్ద నుంచి రూ. 2.5 కోట్లు నగదును వివిధ అకౌంట్లో జమ చేసుకోవడం జరిగింది. తరువాత వారు స్పందించకపోవడంతో సదరు మహిళ 13-01-2025 తేదీన తిరుపతి జిల్లా వెస్ట్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగా సదరు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు దర్యాప్తులో బాగంగా జిల్లా ఎస్పీ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోని తిరుపతి సైబర్ క్రైమ్ టీం వెస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కేసును దర్యాప్తు చేపట్టి ముద్దాయి అకౌంట్లులో ఉన్న 26 లక్షల నగదు లావాదేవీలను ఫ్రీజ్ చేశారు. ప్రధాన ముద్దాయి, ఇతర నిందితుల కొరకు పోలీసు వారితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నామన్నారు. ఇతనికి సహకరించిన ప్రధాన ముద్దాయికి అన్న అయిన పాలకొల్లు అరుణ్ వినయ్ కుమార్ రాజమండ్రికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రూ. 24.5 లక్షల నగదు, ఒక XUV700 కారు, రెండుసెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్లు, 16 గ్రాములు బంగారు, నేరం చేయడానికి సాంకేతికంగా ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

**ప్రజలకు ముఖ్యసూచనలు...** గత కొద్దిరోజులుగా దేశ వ్యాప్తంగా అనూహ్యంగా డిజిటల్ అరెస్టుల కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. హై ప్రొఫైల్ వ్యక్తులే కాదు సాధారణ వ్యక్తులను కూడా ఎంచుకుని డబ్బులు కొట్టేస్తున్నారు. సైబర్ కేటుగాళ్లు, దర్యాప్తు సంస్థలు కూడా వీడియో కాల్స్ లేదా మెసేజ్‌లు ద్వారా భయభ్రాంతులకు గురి చేసి పోలీసు, సిఐడి, సిబిఐ అరెస్టులు చేయవు. బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. తెలియని లావాదేవీలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలి. మీ బ్యాంకు, వ్యక్తిగత వివరాలను తెలియని వారు ఎవరితోనూ పంచుకోకూడదు. మనకు తెలియని నెంబర్ నుండి వాట్సప్ వీడియో కాల్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందించకూడదని అవసరమైన సమయంలో సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 112 లేదా తిరుపతి పోలీసు వారి వాట్స్ అప్ నెంబర్ 8099999977లకు కూడా ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్, కోరారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన వెస్ట్ సిఐ మురళీ మోహన్, సైబర్ క్రైమ్ సిఐ వినోద్ కుమార్, సిఐ ప్రకాష్‌కుమార్, ఎస్ఐలు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన, తిరుపతి డీఎస్పీ వెంకటనారాయణ, సీఐ మురళి మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.







# 31 నుంచి ఎన్టీఆర్ మెమోరియల్ ఏపీ తైక్వాండో పోటీలు

**పోస్టర్ ఆవిష్కరించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకూ కాకినాడలోని జేఎన్టీయూకే ఇండోర్ స్టేడియంలో 1వ ఎన్టీఆర్ మెమోరియల్ ఏపీ స్టేట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 పోటీలు నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా యూత్ తైక్వాండో అసోసియేషన్ సభ్యులు తెలిపారు. చిత్తూరు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులు తిరుపతిలోని డీఎస్డీఓ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. అనంతరం యూత్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు శాప్ ఛైర్మన్ రవినాయుడు చేతులు మీదుగా 1వ ఎన్టీఆర్ మెమోరియల్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా డీఎస్డీఓ బాలాజీ, తిరుపతి జిల్లా డీఎస్డీఓ సయ్యద్, చిత్తూరు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ మనోహర్, జాయింట్ సెక్రటరీ రమణ, ట్రెజరర్ శ్రీను, ఈసీ మెంబర్ లోకేష్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## జనసేనకు గాజుగ్లాసు గుర్తు రిజర్వు చేసిన ఎన్నికల సంఘం



**కేవిబి పురం, మేజర్ న్యూస్:** దశాబ్ద కాలంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోరాటానికి గడచిన ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయంతో చరిత్ర సృష్టించిన జనసేన పార్టీని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా గాజు గ్లాస్ గుర్తును శాశ్వత చిహ్నంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘంకు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ మార్పు తీసుకురావాలనే ఆశయంతో మార్చ్ 14, 2014 న జనసేన పార్టీ స్థాపించిన పవన్ కళ్యాణ్ సంకల్పం దశాబ్ద కాల అలుపెరగని పోరాటం లక్షలాది మంది జనసైనికుల శ్రమకు ఫలితంగా100% స్ట్రైక్ రేట్ తో చారిత్రక విజయంతో రాజకీయ చరిత్రలో పెను సంచలనం సృష్టించిన జనసేన పార్టీ నేడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన శుభ సందర్భంలో ప్రతీ జనసైనికుడికి వీరమహిళకు నాయకులకు హృదయపూర్వక అభినందనలు.

## 25న కార్వేటినగరం ఐటిఐలో జాబ్ మేళా

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటీ ఐ లో 25న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ ఒక ప్రకటన తెలిపారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు వయసుగల యువతీ యువకులు జాబ్ నెలలో పాల్గొనవచ్చు అన్నాడు. వివరాలకు814250901723.

## క్యాన్సర్ బాధితుడు ఢంకా అప్జల్‌కు ఆర్థిక సహాయం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ చెందిన అప్జల్ కు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అతనికి సహృదయ సేవా సమితి సభ్యులు అందించిన 11వేలు మరియు ట్రస్ట్ ద్వారా 10 వేలు మొత్తం 21 వేల రూపాయలను బాధితుడికి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహృదయ సేవా సమితి సభ్యులు నామతుల్లా, తిరుమలయ్య, జయచంద్ర, సర్దార్, దేవా, పన్నీర్ సెల్వం స్వామి పాల్గొన్నారు.

## నేడు చండీ హెూమం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామి ఆలయంలో గురువారం చండీ హెూమం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహకులు తెలిపారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామి ఆలయం 11వ వార్షికోత్సవ సందర్భంగా మహాచండీ హెూమం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. చండీ హెూమం కు భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికై - 26న జరిగే స్కూటర్ ర్యాలీ జయప్రదం చేయండి



**పలమనేరు, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరిగే స్కూటర్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఉమాపతి నాయుడు పేర్కొన్నారు. బుధవారం పలమనేరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఢిల్లీ కేంద్రంగా రైతాంగం పండించే అన్ని పంటలకు కనీసం మద్దతు ధర (ఎం.ఎస్. పి) కల్పించాలని ఒక సంవత్సరం కు పైగా ఉద్యమిస్తున్నా కేంద్రం సాచివేత ధోరణితో వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో రైతాంగ ఉద్యమానికి తల యొగ్గి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు ఉపసంహరించుకున్నా నేడు తిరిగి మరో రూపంలో దొడ్డిదారిన తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు.నూతన మార్కెటింగ్ చట్టాలు,జాతీయ సహకార పాలసీలు రైతాంగ వ్యతిరేక కార్పొరేట్ అనుకూల చట్టాలే నని తద్వారా రైతాంగం మరింత అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని పేర్కొన్నారు. నూతన విద్యుత్ చట్టాన్ని సత్వరం ఉపసంహరించాలని, లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులకు పని కల్పించాలంటూ సంయుక్త కిసాన్ మోర్చా ఉద్యమం సాగిస్తోందన్నారు.రైతాంగం పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు.. పలమనేరు లో 26 న జరిగే స్కూటర్ ర్యాలీ కి రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. కాటమయ్య, ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో రైతు కూలీ సంఘం కార్యదర్శి ఉమా పతినాయుడు, రైతుసంఘం నేతలు, మంజు,శిద్ధారెడ్డి లు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం లోని తొండవాడ ఎన్టీఆర్ కాలనీలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని , తొండవాడ ఎన్టీఆర్ నగర్ కాలనీలో సుమారు 35 వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు గాను 12కోట్ల 82 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన అనంతరం రోడ్డు రోలర్ వాహనాన్ని నడిపి పనులను ప్రారంభించారు, ఎన్టీఆర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు పనులను అధికారులతో కలిసి పరిశీలించి ప్రజా పాలన ఎలా ఉంటుందో చేసి చూపుతామన్నారు. ఎన్టీఆర్ కాలనీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత తను తీసుకుంటామని స్థానికులకు తెలిపారు,ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పథంలో ముందుకు వెళు తున్నట్టు ప్రజలకు తెలిపారు ,గత వైసిపి ప్రభుత్వం మాదిరిగా ఏదో మాటలు చెప్పి, కాలయాపన చేసే ప్రభుత్వం లాంటిది కాదు ,మా కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని తెలిపారు.

## నగర వాసులు చెత్త బుట్టలు వినియోగించండి - నగర శుభ్రతకు సహకరించండి : కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని దుకాణ, వాణిజ్య సముదాయాల్లోను, గృహాల లోని వారందరూ తప్పకుండా చెత్త బుట్టలను వినియోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని రాయల్ నగర్, మారుతి నగర్, రైతు బజారు, ఎమ్మార్ పల్లి కూడలి, వెస్ట్ చర్చి తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాల వద్ద చెత్త రోడ్లపైనే వేస్తుండడం చూసి మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాము తనిఖీ చేసిన పలు ప్రాంతాల్లోని దుకాణదారులు చెత్త బుట్టలు వినియోగించకుండా, చెత్తను కవర్లలో వేసి కాలువల్లో పడేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వలన కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగు నీరు రోడ్లపైకి వచ్చి అపరిశుభ్రంగా తయారవుతుందని అన్నారు. ప్రజలు, దుకాణదారులు చెత్త బుట్టలు వినియోగించి మీ వద్దకు వచ్చే మా సిబ్బందికి చెత్త అందించి నగరం శుభ్రంగా ఉండేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు. కాలువల్లో చెత్త తొలగించి అక్కడే వేస్తున్నారని పిర్యాదులు వస్తున్నాయని, ఆ చెత్తను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రైతు బజారు వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్డుపైన వ్యాపారాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాయల్ నగర్ లోని తుడా పార్కును పరిశీలించి శుభ్రంగా ఉంచాలని, ఆట పరికరాలు మరమ్మత్తులు చేయించాలని తుడ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తుడ ఈఈ రవీంద్ర, డి.ఈ.లు, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శ్రీనాథ్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



## పొలంబడి కార్యక్రమాన్ని పరిశీలించిన ఏడిఏ ఉమా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలపరిధి లోని కత్తిరి పల్లి పంచాయతీలో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమాన్ని చిత్తూరు ఏడిఏ ఉమా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా పంటలు పండిం చుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి హేమలత సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకునే క్రమంలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ నగర మహాసభ విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సత్యవేడు నియోజకవర్గంలో ఉన్న షెడ్ లో ఈ జిల్లా వాసులకు కాకుండా ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఈ జిల్లా నిరుద్యోగులకు నిరాశ మిగిల్చడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు.అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో ఖాళీగా ఉన్న 11 పోస్టులను భర్తీ చేస్తూ ఆ ఉద్యోగాలన్నీ తిరుపతి జిల్లా స్థానికులకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎంతోమంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉండడం ఈ రాష్ట్రానికి మంచిది కాదన్నారు ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల హామీలు నిలబెట్టుకోలేని పరిస్థితులలో ఉన్నాడని,మంత్రి లోకేష్ ఉద్యోగాలకు అందరికీ సరైన న్యాయం చేస్తామని పత్రికలకే ప్రకటన చేస్తున్నారు తప్ప ఇప్పటివరకు ఒక్క నిరుద్యోగులు కూడా న్యాయం చేయలేని పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో ఉన్న నిరుద్యోగులకు టీటీడీలో మరిన్ని ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ప్రజా ఆందోళనకు రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ మహా సభలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.రామకృష్ణ వివిధ ప్రజా సంఘాల నాయకులు కే.పద్మనాభరెడ్డి,ఉదయ్ కుమార్, హరికృష్ణ, మోహన, నాగభూషణం, నాగరాజు, ఎస్.కే.భాష తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపిన నీటి సంఘం అధ్యక్షులు భాస్కర్ గౌడ్



**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని ఐటీ రంగంలో, విద్యారంగంలో అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఉన్న ఏకైక నాయకుడు సీఎం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తండ్రికి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్ బాబు అని ముమ్మాయిపాలెం నీటి సంఘం అధ్యక్షులు రావుల భాస్కర్ గౌడ్ అన్నారు. ముందుగా నారా లోకేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ శిరిడి సాయిబాబా, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు, అల్లా జీసస్ ఆశీస్సులు, ఉండాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి దేశంలోనే నెంబర్ వన్ గా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కొనియాడారు.రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు,నాలుగు రోజుల పాటు దావోస్‌లో వెళ్లడం జరుగుతుందన్నారు.బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.యువతకు ఉపాధి లభించాలన్నా, గ్రామాల్లో అభివృద్ధి జరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని ఆయన తెలిపారు.యువతకు టీడీపీ తోనే ఎక్కువ విద్య, ఉపాధి అవకాశాలు లభించాయని ఆయన పేర్కొన్నారు.

# తిరుపతి నగర అభివృద్ధికి కలసికట్టుగా పనిచేద్దాం

## అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తా - ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్మార్ట్ సిటీ పనుల పూర్తికి రాష్ట్ర వాటా కింద రావాల్సిన నిధులను వీలైనంత త్వరగా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం స్మార్ట్ సిటీ, తుడా లో అభివృద్ధి పనులపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు.19 స్మార్ట్ సిటీ పనులు పెండింగ్ లో ఉండగా వీటి పూర్తి చేయడానికి నిధులు అవసరమని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణం 25 కోట్లు మంజూరు చేస్తే స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు పూర్తవుతాయని అధికారులు ఆయనకు తెలిపారు. గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి కేంద్రం వాటాకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా చేతులెత్తేయడంతో పనుల్లో జాప్యం చోటుచేసుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్డీఏ కూటమి ఏర్పాటైన వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం పెండింగ్ లో ఉన్న రాష్ట్ర వాటాను చెల్లించడంతో మున్సిపల్ శాఖకు కేంద్రం నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు. స్మార్ట్ సిటీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధులపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో అతి త్వరలో పూర్తిగా పరిష్కారమౌతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో శెట్టిపల్లిని మున్సిపల్ కార్పోరేషన్ లో కలిపిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శెట్టిపల్లి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తుడా పరిధిలోకి తిరిగి తీసుకొస్తోందని ఆయన చెప్పారు. తిరుపతి అభివృద్ధి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని నెలలో ఒక రోజు నగర అభివృద్ధిపై సమీక్షించి సమన్వయ లోపం లేకుండా చూస్తే బాగుంటుందని ఆయన అధికారులు సూచించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో పార్కులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రాయలచెరువు రోడ్డు రైతు బజార్ ను ఆనుకుని నిర్మిస్తున్న తుడా టవర్స్ ను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, తుడ సెక్రటరీ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, తిరుపతి నగరపాలక సంస్థ, తుడా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

## - ఏపీసీసీ అధికార ప్రతినిధి శివశంకర్

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఏపీసీసీ అధికార ప్రతినిధి శివశంకర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రమేష్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీతో పాటు ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం ఉదయం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి దర్గా సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహం వరకు జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో



మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి దుర్గా సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ... అక్కడ అంబేద్కర్ ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివశంకర్, పోటుగారి భాస్కర్ మీడియాతో మాట్లాడారు. గత డిసెంబర్ నెల 17వ తేదీన రాజ్యసభలో కేంద్ర మంత్రి అమిత్ షా సాక్షాత్తు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించారని తెలిపారు. ఇందుకు నిరసనగా తమ పార్టీ ఆధ్వర్యంలో నాటి నుంచి నేటి వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు రాయలసీమలోని ఎనిమిది జిల్లాల పరిధిలో ఉన్న 56 మంది పార్టీ కో - ఆర్డినేటర్ల సహకారంతో దిగ్విజయంగా నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు జరిగిన అవమానం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తమ పార్టీ మాత్రం అమిత్ షాను వదిలే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు అక్బర్ బాషా, చంద్రగిరి, కుప్పం నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు లోకేశ్వర్, గోపి, పార్టీ సీనియర్ నాయకుడు పరదేశి, వెదురుకుప్పం మండల పార్టీ ఇంచార్జ్ హుమేష్ తదితరులు పాల్గొన్నారు.